

# కర్పూరం

సాయంత్రం ఆరున్నర అయింది. శీతాకాలం అవడంచేత అప్పుడే దీపాలు పెట్టేశారు. లలితా, సుమతీ, నేనూ ఆ రోజంతా మద్రాసు వీధులన్నీ తెగ తిరిగి బర్మాబజార్లో అక్కర్లేని చెత్తంతా కొని బస్ దిగాము.

"రాత్రికి ఇంట్లో కూర లేదర్రా. ఇక్కడేమన్నా కొనుక్కుపోదాం" అంది సుమతి. ప్రస్తుతం సుమతి మా ఇద్దరికీ — అంటే లలితకూ, నాకూ హోస్టెస్. మా లలిత యం. బి. పాసయి ఆంధ్రప్రభుత్వంలో డాక్టరు ఉద్యోగం చేస్తూంది, సర్కార్ జిల్లాల్లో. దానికి ఇక్కడేదో మూడు నెలలు ఫామిలీ ప్లానింగ్ మీద క్లాసెస్ ఉన్నాయిట. ఈ మూడు నెలలూ ఆ కోర్సు అటెండవడానికి దాని డిపార్ట్‌మెంటువారు జీతం, రైలుఖర్చులు, దినబత్తెం అన్నీ భరిస్తున్నారు. అది వై. డబ్ల్యు. సి. ఏ. లో ఉంటూంది. నేను వచ్చానని తెలిసి ఈ రెండు రోజులూ మాతో, అంటే మా సుమతి వాళ్ళింట్లో గడుపుతూంది. ఇక నేను ఒక విధంగా పనిపాటాలేక మా వారి వెంటబడి వచ్చాననే చెప్పాలి. ఆయనకేదో కోయంబత్తూర్‌లో పనివుండి బయలుదేరుతుంటే ఆయనకి ఇష్టం లేకపోయినా, సుమతిని చూడాలని పెట్టె సర్దేసుకున్నాను. మా సుమతి భర్త చాలా మంచివాడు. ఎందుకంటున్నానంటే మా ముగ్గురి కబుర్లూ, అరుపులూ, నవ్వులూ, అల్లరి భరించే మగవాడు చాలా ఓపికమంతుడయి వుండాలనేది ప్రతివాళ్ళూ ఒప్పుకుంటారు.

ఆ రోజు మా సుమతి భర్తకు ఆఫీసులో డిన్నరుందిట. ఇంటికొచ్చేప్పటికి రాత్రి పదకొండవుతుందని అన్నాడు ఉదయం మాతో. స్కూటరు పుచ్చుకుపోయిన ఆ మానవుడు రాత్రి 12 గం. గానీ ఇంటిదాయులకు రాడని తెలిసి, మేము మధ్యాహ్నం తిళ్ళు తినగానే రోడ్లంట పడ్డాం. మా ముగ్గురిలో పెళ్లికానిది లలిత ఒక్కర్తే. పెళ్లి అవుతుందనే ఆశ దానికీ మాకూకూడా లేదు. అది పొట్టిగా, తెల్లగా, కుదేసిన గుమ్మడికాయలా ఉంటుంది. ఊపిరి పీల్చుకోకుండా, సిల్వర్ యారోస్పీడ్‌లో మాట్లాడటం దాని స్వభావం. చిన్ననాటి స్నేహితులమైన మేము ముగ్గురం చాలా రోజులకు కలుసుకోడంచేత మా మాటలకు ఇంటికప్పు ఎగిరి పోతూండేది.

"ఈ రాత్రికి ఏ హోటల్లోనన్నా తిందామంటే విన్నావుకాదు" అంది లలిత. ఉద్యోగం చేస్తూ ఒక్కతే ఉంటంచేత దానికి ఎక్కడబడితే అక్కడ తినడం అలవాటు. హోటల్‌కెళ్ళడానికి నాకూ మా సుమతికీ అభ్యంతరంలేదుగానీ, రోజూ ఆ వై. డబ్ల్యు.సి. ఏ.లో చప్పనిమెతుకులు తినే లలితకు ఇంటిభోజనం ఈ రెండురోజులన్నా చేసిపెడదామని సుమతి తాపత్రయం.

ఆ మసకచీకట్లో, కిరసనాయిలు బుడ్లమధ్య కూరలు లేతవో, చచ్చువో, పుచ్చువో తెలియడం లేదు. అదిగాక ఆఫీసులనుంచి ఇళ్లకెళ్లే మొగాళ్లు మాకుమల్లే మరునాటికి కూరలు కొనుక్కుపోతున్నారు కాబోలు పేవ్‌మెంట్‌మీద వెలిసిన మార్కెట్ రద్దీగానే ఉంది. సుమతి టొమాటోలూ, దుంపలూ కొంటూంది. నేను పక్కనే ఉన్న పూలు చూస్తున్నాను. నాకు మద్రాసుకదంబం అంటే చాలా యిష్టం. మనవైపు బరివేరూ గోరింటపువ్వులూ వేసి కట్టరు. మద్రాసు కదంబంలో కనకాంబరాలూ, మొగలిరేకూ, మరువం, గోరింటపువ్వూ కలిసి మంచి సువాసనగా ఉంటుంది, కదంబంమాలని పూలమ్మి చేత్తో తీసి చూపుతూంది. కాని ఆ మాల తాజాగా వున్నట్లు లేదు. వడిలినట్లు, నలిగినట్లుగా ఉంది. మూర పదిహేను పైసలంటూంది.

ఇంతలో గయ్యాళిగంప మా లలిత "ఏయ్! ఆ పూలు కొనకు. మనం పదడుగులు వేస్తే తివిర్గర కెళ్తాంగా—అక్కడ కొందాం" అంది నన్ను లాగుతూ.

"ఏం?" అన్నాను.

"అవి మంచిపూలు కావు."

"అంటే నిన్నటివా?"

"సీ మొహం! సుమతీ, నువ్వు చెప్పవే ఈ మొద్దుకి" అంది లలిత.

"ఈ ప్రాంతంలో పూలు సాధారణంగా కొనరు. ఇక్కడి పువ్వులు శ్మశానంనుంచి వచ్చినవంటారు" అంది సుమతి యిబ్బందిగా.

"అంటే" అన్నాను నాకు అర్థంకాక.

"నీకు ప్రతిదీ ఆశ్చర్యమేనే. ఈ ఊళ్లో మృతకళేబరాలకు ఆఖరు ప్రయాణంలో విపరీతంగా పూలమాలలు

చేస్తారు. కొన్ని కొన్ని ప్రదేశాల్లో ఆ పూలమాలల పూలు తెచ్చి మళ్లీ అమ్ముతారని వదంతి. అందుకని ఈ చుట్టుపక్కల పూలు సాధారణంగా ఎవరూ కొనరు."

నాకు ఒళ్ళు గగుర్పొడిచినట్లయింది ఆ మాట వినగానే.

"ఇక్కడికి శ్మశానం దగ్గరా?" అన్నాను నేను.

"అదిగో చూడు, ఆ శాల్వంలం. పెద్ద ప్రహరీ కనపడటంలేదూ, అది యీ ప్రాంతాలవారికి క్రెమేషన్ గ్రౌండ్" అంది లలిత చాలా సహజంగా. దానికి జననమరణాలు సర్వసాధారణం. ఆ రెండూ ఏవో ప్రత్యేకమైనవని అనే భావన మామూలు వృత్తుల్లో ఉంటుందిగాని డాక్టర్లకి ఉండదు కాబోలు.

"ఛీ ఛీ, మనమింత దిగజారిపోయామా? శవాల మీది పూలమ్ముకునే స్థితికి వచ్చామా?" అన్నాను జుగుప్సతో.

"నా చిట్టితల్లీ, ఏ కన్ని అపూర్వమేలో పువ్వులే కాదు. చీరెలూ, పంచెలూకూడా చవగ్గా అమ్ముతారు."

నాకు వెన్నులోంచి చలి పుట్టినట్లయింది. ఈ మాటలతో చిరోద్భవమైనదేమో, ఆ సముద్రపు గాలి తగిలేసరికి, ఏదో వణుకు వస్తోంది. కిప్లింగ్, అష్టెల్ కాంపుల్లో నాజీలు 'గాస్ ఛాంబర్స్'లో వేలాది యూదులని చంపి ఆ మృతకళేబరాల భంగారపుపళ్ళు పీక్కున్నారని చదివినప్పుడు, ఇలానే వేళ్ళు కొంకర్లు పోయినట్లయినాయి. మనసు వికారమైపోయింది. "కాసేపు బీచిలో కూచుందాం" అన్నాను నీరసంగా.

మా సుమతి డాక్టర్ లలితంత 'రగ్గడ్' కాదు. "అలాటివి విన్నప్పుడు నాకూ మొదటిసారి నీ లాగే అనిపించింది. పాపం, బీదవాళ్ళు. వాళ్ళకి అమాదిరి బట్టలు చవగ్గా దొరుకుతాయి. ఆ పెట్టవాళ్ళు వీటిని చవగ్గా అమ్మేస్తారుట."

"ఒసే సుమతి, నువ్వంత నాజూగ్గా చెప్పకు. ఇదో పెద్ద 'బిజినెస్'. నాకు బాగా తెలుసు. మేము బోస్ హాస్పిటల్లో ఉన్నప్పుడు మా వార్డుబాయ్ ఈ సంగతుల గురించి నాకు బాహాటంగా చెప్పేవారు."

"మనుషు లెందు కింత అమానుషంగా అయిపో తుంటారు? శవాలమీది పూలు, శవాలకి కట్టిన బట్టలూ అమ్ముకోడమా?"

"ఇదుగో డార్లింగ్, మనిషెప్పుడూ కలల్లో బ్రతుకుతాడు. ఈజిప్టులో అస్థిపంజరాలతోపాటు పాతిపెట్టిన సంపదను దొంగలు దోచుకుపోలేదూ? అందుకనే అస్తులు అగ్ని సంస్కారం ప్రవేశపెట్టింది. అసేటికుల బ్బిగోని వస్తువులు ఎత్తుకుపోయే అల్లాలు అన్ని చోట్లా ఉన్నారు. చచ్చిపోయిన మనిషికి ఏమీ అక్కర్లేదు. బ్రతికున్నవాడు బ్రతకడం కోసం సవాలక్ష మార్గాలు వెతుకుతాడు" అంది లలిత. దానికి నా తెలివితేటలమీద అంత నమ్మకం లేదు. నాకు తెలియజెప్ప బోతున్నప్పుడు, మందలించాలన్నప్పుడు 'డార్లింగ్' అని పిలిపించడం దానికి అలవాటు.

ఈ సంభాషణ నాకు యిబ్బందికరంగా ఉంది. మాటలు తప్పించాలని ప్రయత్నించబోతున్నాను. కాని మా లలిత నన్ను షాక్ చేసి ఎడ్యుకేట్ చేయదలచుకుంది.

**ఈ వారం: అదిగో రోగాలు; ఆసుపత్రులు; బ్లాక్‌మార్కెట్లూ దానికి తీవ్రమైన సాక్ష్యాలు**

"మొన్న పేపర్లో ఓ కుంభకోణం వచ్చిందని

*కళ కళకోసమే అన్నట్లు డబ్బు డబ్బుకోసమే. అవసరాలకు సంపాదించడం వేరు, లకలు గడించడం వేరు. అన్నీ ఉండి, కాస్తకు కూస్తకు కక్కుర్తిపడడం మనిషిలో ముసుగువేసుకున్న నైచ్యానికి నిదర్శనం. ఎంత చదివినా, ఎంత గడించినా, కొందరిలో అల్పబుద్ధి పోదు.*

---

మా రూమ్‌మేట్ చదివి చెప్పింది. ఎవరో పిల్ల చనిపోతారుట. బంగారుగాజులూ పట్టుచీరతో పూడ్చిపెట్టారుట. మూడో రోజున పాలు పోయడానికి వెళ్లేసరికి అక్కడ తవ్వినట్లుందిట. ఇది పైకి పొక్కకుండా దాచారు. ఆ గాజుల కోసం ఎవరో ఈ పని చేశారని అనుకున్నారు."

"అందుకే మనవాళ్ళు లోకంలోకి ఎలా వచ్చామో అలా వెళ్ళిపోవాలంటారు" అంది సుమతి.

"మనుషు లెందు కిలాంటి పనులు చేస్తారంటావ్? మృత్యువు అన్నిటికంటే భీతావహమైనదంటారు కదా. ఆ మృత్యువువల్లకూడా వీళ్ళకి భయం, భక్తి లేదంటావా?" అన్నాను నేను.

"అమ్మాయ్, ఆ భయాలూ గియాలూ మామూలు వాళ్ళకి. డాక్టర్లకి, పెట్టవాళ్ళకి, శవవాహకులకి భయ మేమిటి? అది వాళ్ళ వృత్తి. ఆ వృత్తిలో ఎంత లాభం పొందుదామా అని తాపత్రయ పడతారు. వాళ్ళ కుటుంబపోషణకై వాళ్ళు పాటుపడతారు. ఇందులో మంచి చెడ్డా, న్యాయం అన్యాయం—యిటువంటి వాటికి తావు లేదు" అంది లలిత.

"ద్రవిణంతకి లేదు, దారిద్ర్యం కారణమేమో! పది రూపాయలు పెట్టి చీర కొనుక్కోలేనివాడు రెండు రూపాయలకు శవానికి కట్టిన చీర కొనుక్కుంటారు. ఆ పరిస్థితి ఉంటే అలా దిగజారరేమో!" అంది సుమతి.

"అక్కడే నువ్వు పొరబడుతున్నావు. పది గాదు, పంద గాదు, వెయ్యి ఉన్నా, కొందరికి డబ్బు సంపాయించడమే ముఖ్యం. అది కేవలం 'లేమి' వల్ల కాదు. స్వభావరీత్యా మనవన్ను. బ్లాక్‌మార్కెట్ చేసేవాళ్ళు డబ్బు లేకా? అవసరానికి మించి డబ్బు ఉంటే! ఆ డబ్బుమీద కాంక్షతో వళ్ళు, దాహంతో ధనరాసులు పోగు చేస్తూంటారు. అలానే మృత్యువు దగ్గరకూడా డబ్బు సంపాయించే ఒక జాతి ఉంది. ఆ జాతి బీదాలక్ష్మిలో ఉన్నారు. చదువుకున్నవాళ్ళలోనూ, ధనవంతుల్లోనూ ఉన్నారు" అంది డాక్టర్ లలిత చాలా లాఠీగా.

మా లలిత యిలాటి వాక్ప్రవాహంలో పడ్డదంటే ఏదో అపూర్వ విషయం చెబుతుందని మాకు తెలుసు. పురుషుల్నా, ఏపెండిక్సులతోపాటు చాలా విచిత్రమైన కథలు, మానవ బలహీనతలని శోధించి చెపుతూంటుంది.

మా ముగ్గురికీ యింటికెళ్ళాలన్పించ లేదు. మాటలతో దుంపలూ వండుకు తినాలని కోరిక పోయింది. ఆ సముద్రతీరాన ఈ మానవశవాలుకూడా ఆగాయి.

---

**'మంజీర'**

---

మా లలిత తన చెప్పులు పక్కన పెట్టి, కథ మొదలు పెట్టింది.

మా డాక్టర్లకికూడా మిగతా టీచర్లకి, లాయర్లకి మల్లే కొన్ని నిక్‌నేమ్సు ఉంటాయి. రిక్షా డాక్టరు, ఇంజక్షన్ల డాక్టరు, పురుళ్ల డాక్టరు, పేషెంట్డాక్టరు—ఇలా కొందరికి నిక్‌నేమ్సు ఉంటాయి. నన్ను మా ఊళ్లో పెట్టిడాక్టరూ, పిసినిగొట్టు అంటూంటారు. మా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్లో ఒక డాక్టరున్నారు. ఆయన్ని కాంపర్‌డాక్టరు అంటూంటారు. నాకు చాలా రోజులదాకా యీయన్ని ఎందు కిలా పిలుస్తారో అర్థం అయేది కాదు.

ఆయనా ఎం. బి. చేశారు. నాలుగైదేళ్ళుగా ఊళ్లో గవర్నమెంటు హాస్పిటల్లో ఉన్నారు. పదేళ్ళు అయింది సర్వీసులో జాయినయి. చాలా మంచివాడు. భార్యకూడా గ్రాడ్యుయేట్ అనుకుంటా. ఇద్దరు పిల్లలు. చాలా నిరాడంబరంగా, సరదాగా ఉంటారు. మామంచి జాలిగుండె! కాని ఆయన పేరు అందరు 'కాంపర్‌గారు' అనేవారు. ఎందుకోగాని నాకు చాలా రోజులదాకా ఆ పిలుపుకు అర్థం తెలియలేదు.

ఆ రోజు ఏదో పండగ. ఉగాదో, సంక్రాంతో జ్ఞాపకం లేదు. పిల్లాపాపా—పెళ్ళిగిళ్ళి లేని నాకు అన్ని పండగలూ ఒకటే. ఏదో ప్రయివేట్ కేసు, అటెండ్ అయి వస్తూ హాస్పిటలు ముందునుంచి వెళ్తున్నాను. ఆ పేషెంటుకి మందిచ్చి, ఆ పిల్లకి ఓ ఇంజక్షన్ ఇచ్చి, ఆ ఇంట్లో వాళ్లని నాలుగు చివాట్లేసి నా 'బాగ్' పుచ్చుకు పైకిలెక్కి వస్తూంటే, మా అయ్యగారు 'కాంపర్' ఒకరు ఆ బజార్లో సహారి కొట్లోంచి దిగుతూ కనిపించారు. నన్ను చూసేసరికి అతను ఏదో ఇబ్బంది పడుతున్నట్లయి, "మీరు ఊళ్లో ఉన్నారా?" అన్నారు ఆశ్చర్యపోతూ.

అతను పండగపూట పాతగుడ్డల బజారులు తిరగడం నాకు కాస్త ఆశ్చర్యమనిపించింది.

"ఏం? యిలా వచ్చారు?" అని అడిగాను నేను.

"నాకు అర్జంటుగా రెండు కిలోల ముద్దపాలరి కర్పూరం కావాలి. ఏ కొట్లో అడిగినా దొరకలేదు. రెండూ ఉంటే యివ్వడం లేదు" అన్నారు భంగారుగా.

"దేనికి?" అన్నాను నేను ఆశ్చర్యంగా.

"అదో పెద్ద గొడవలెండి. మీకు ఇప్పుడు అర్థంటూ చెప్పేదన్నా ఉండా. కేసులో దయచేసి నాతో రండి. రిక్షా పంపించి ఆ కార్లోకెండి. అంతా సంగతి చెపుతాను" అన్నారు. ఆ పక్కకొట్టువాడు నా మొహం చూసి రెండు కిలోల ముద్దకర్పూరం పొట్లంకట్టి యిచ్చాడు. కారులో వెనక సీట్లో పైన ఉన్న స్టెరిలైజర్ పక్కన ఈ పొట్లం ఉంచి, ఆయన నన్ను ఎక్కమని తానూ ఎక్కాడు. నా సంగతి మీకు తెలుసుగా, యిలాటి విషయాల్లో దూరుకుంటూ కూర్చున్నాను.

కార్లో ఆయన గోడు చెప్పుకొచ్చాడు. అదేమంత పెద్ద [illegible] తెలుసుకున్నందుకు ఈ రెండే అను ప్రయోజనాన్ని కి చిన్న దేనికనే స్థితి కలిగిందని చెప్పాడు. అప్పటి పెద్దమనుషుల్లో ఒక ప్రముఖ్యుడైన వాళ్ళు పోస్టుమార్టమ్ చేయడానికి కావలసిన వస్తువుల

ఈ స్పిరిట్‌సీసాలూ, రెండు కేజీల కర్పూరమూను.

అయిదుగురు పిల్లల్లో, పెళ్ళికెదిగిన యిద్దరమ్మాయిలూ ఒకబ్బాయీ ఉండి యాభై ఏళ్ళ పైబడుతున్న కథానాయకుడు, అంటే పోస్టుమార్టెమ్ కావించబడుతున్న ప్రాణంలేని కథానాయకుడు, ఒక గెజెటెడ్ ర్యాంక్ గవర్నమెంటు ఉద్యోగి. ఆయనకి పెద్ద దుర్వ్యసనాలేమీ లేవు — స్త్రీలూ, తాగుడూ తప్పించి! క్లబ్‌లూ వాటికీ పోడంకోసం వెళ్తూంటాడు. అయిదుగురు పిల్లల తండ్రయినా యింకా రొమాన్సు చచ్చిపోలేదు. తన స్వంతఊళ్ళోనూ కాక, ప్రియురాలి ఊళ్ళోనూ గాక, మధ్యస్థంగా ఓ రైల్వే రిటైరింగ్‌రూమ్‌లో గుండె ఆగి చచ్చిపోయాడు.

రైల్వే రిటైరింగ్‌రూమ్‌లో రాత్రి పది గంటల వేళ యితగాడి ప్రియురాలు జాకెట్టూ లంగాతో వెర్రికేకలు పెట్టుకుంటూ వచ్చిందిట. మంచంమీద అరడుగుల మనిషి గుడ్లు తేలేసి బిగదీసుకుపోయి పడి వున్నాడు. పక్క టేబుల్‌మీద విస్కీసీసా, గ్లాసూ పడివున్నాయి. ఈమె అతని భార్యకాదు. వృత్తికి నర్సో, టీచరోట. గజగజ వణుకుతూ, కుప్పలా కూలిపోతున్న ఈ మనిషిని, అక్కడ నైట్ అటెండరూ, మాట్రన్ గుంజిగుంజి అడగ్గా, ఆవిడ అతగాడు ఫలానా ఫలానా ఊరు మనిషి అని చెప్పింది.

సరే, పోలీసురిపోర్టు, వాళ్ళు రావడం, ఈ ఆడమనిషిని తెల్లవార్లూ ఆ శవంతో ఆ గదిలో కూచోపెట్టడం జరిగింది.

• • •

"అబ్బా! ఎంత భయంకరం" అన్నాను ఆ ఆడమనిషిని తలుచుకు.

"దేనికి భయంకరం? పెరుగూరు రిటైరింగ్ రూమ్‌లో 'జల్సా' చేయడానికి వచ్చినవాడికి, ఇదో పెద్ద శిక్షేమిటి?" అంది లలిత వేడిగా.

"అదికాదే. అప్పటిదాకా తన పక్కనున్న మనిషి గుడ్లు తేలేస్తే, ఎందుకు పోయాడో, ఏమవుతుందో. అన్న ఆలోచనలు రావంటావా?"

"ఊఁహా..,రావు. మనసు మొద్దుబారిపోతుంది."

"తరవాత?" అంది సుమతి.

• • •

ఆ ఆడమనిషి వెంట సేకరించిన సమాచారంతో అతని ఊరికి రాత్రికి రాత్రి మనిషిని పంపారు. ఆ ఖబురు తెలిశాక ఆ పిల్లలూ, యిల్లాలూ, ఏడుపులూ ఎట్లా వున్నా తరవాతి కార్యక్రమం జరగాలిగా! పోలీసుకేసు అవంగానే పెళ్ళికావలసిన పిల్లలు, అప్రతిష్ఠ, గౌరవ మర్యాదలు యిలాటి సమస్యలు గొడవలున్నాయిగా! అందుకని ఊళ్ళో నలుగురు పెద్దమనుషులు, అంటే హేమాహేమీలనదగ్గ గవర్నమెంటు ఆఫీసర్సు ఓ టాక్సీ తీసుకొచ్చారు. ఆ వచ్చిన పెద్దమనుషుల్లో మా అన్న స్నేహితుడు ఒకడున్నమాట.

• • •

మా లలిత డాక్టరయిందిగాని కథకురాలయితే కథలపోటీల్లో ప్రతిసారీ దానికి ప్రయిజు వచ్చేది. అడుగడుగునా 'సస్పెన్సు' పెట్టి చంపుతూంటుంది వినేవాళ్ళను.

"ఆ తరవాత" అన్నాను నేను కుతూహలంగా.

• • •

ఈ హేమాహేమీలు వచ్చేసరికి ఆ ఆడమనిషి

ఉచితం ఉచితం ఉచితం

వనితల సౌందర్యం కాశ్మీరు, బెంగుళూరు ఆర్టు సిల్కు చీరెలలో ఇనుమడిస్తుంది. మనోహరమైన కొత్త రంగులలో, డిజైన్లలో తాజా స్టాకులు ఇప్పుడే వచ్చియున్నవి. పూర్తి సైజు డీలక్సు చీరె వెల రు. 13/-లు, 2 చీరెలు రు. 23/-లు, 3 చీరెలు రు. 33/-లు, 4 చీరెలు రు. 40/-లు. 2 లేక ఎక్కువ చీరెల ఆర్డరుకు ఒక బ్లౌజు ముక్క, లిప్‌స్టిక్ ఉచితం. ఆర్డర్లు పోస్టు పార్సెలు ద్వారా సరఫరా చేయబడును.


KASHMIR SALES (WAV)
Kolhapur Road, Delhi-7.




కావలెను


ప్రపంచ ప్రసిద్ధమైన మా జపాన్ టూ బెడ్ పాకెట్ ట్రాన్సిస్టర్‌కు ఆర్డర్లు సేకరించుటకు నెలకు రు. 450/-ల మీద లేక 35% కమిషను మీద ఇండియా అంతటా పూర్తిటైం పార్టు టైం అభ్యర్థులు పురుషులు స్త్రీలు కావలెను. శాంపిల్ సెట్టుకు వ్రాయండి:

Employment Officer (APWM-88),
Box 1564, Delhi-6





## దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము



ధాతుపుష్టికి, యవ్వనశక్తికి మొలలు, బోదకాళ్ళు, చేతులు, ఉబ్బసము, మధుమేహము, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు, కీళ్ళనొప్పులు, కడుపునొప్పి, చెవుడు, పక్షవాతములకు, ఋతుస్రావపు జబ్బు మొదలైన స్త్రీల వ్యాధులకు నమ్మకముగ వైద్యము చేయబడును.

**డా॥ పి. కుమారస్వామి దేవర,**
రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద, తెనాలి. (ఆం. ప్ర.)

## ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్రపద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులవండి. స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనవి. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రంలేదు. వివరములు ఇంగ్లీషులోగాని తెలుగులోగాని ఉచితం.


**TOTAL HEALTH,**
**283, Azad Market (AVP), Delhi-6.**

## ఏజంట్లు కావలెను

100% టెరిలీన్ షర్టుముక్కలు, ప్యాంట్ ముక్కలు, చీరెలకు కమీషను లేక రు. 225/- మంచి రు. 475/-వరకు జీతంమీద ఏజంట్లు కావలెను. షరతులకు, పూర్తి సైజు నిడివి ఉచిత శాంపిలుకు వ్రాయండి.

**SHAKTI AGENCIES (WAP)**
**Qutab Road, Delhi-6.**

## వాయిదాలమీద ట్రాన్సిస్టర్



ప్రపంచ ప్రసిద్ధమైన 'నేషనల్ డీలక్స్' 3 బాండ్లు, అఖిల ప్రపంచ, పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రు. 10/- ల నెలసరి వాయిదాలమీద పొందండి. ప్రతి పల్లెకు, పట్నానికి పంపవలెను. వ్రాయండి.

**MUSIC & SOUND (A.P.W.B.-10)**
**Post Box 1576, Delhi-6.**


గదిలోనే ఓ మూలగా పడిఉంది. అది నిద్రో, మగతో, భయమో తెలియదు. పోలీసులు కాపలా ఉన్నారు గదికి. తెలతెలవారుతూంటే పంచాయితీ జరిపారు. శవాన్ని పోస్టుమార్టెమ్‌కి పంపాలన్నారు పోలీసులు. చచ్చినవాడికి అన్నీ సద్గుణాలే ఉన్నాయని ఎదురుగా ఉన్న విస్కీసీసా, పక్కనున్న అమ్మాయీ చెబుతూనే ఉన్నాయి. ఇదిగాక ఈ కథానాయకుడికి ఏడాది క్రితం 'హార్ట్ఎటాక్' వచ్చి ఓ మూడు నెలలు బెడ్‌రెస్ట్‌లో ఉన్నాడట. డాక్టర్లు ఆయన్ని కుదురుగా ఉండమని హెచ్చరించారట.

ఇది నలుగురి నోట్లో పడకుండా పర్దెయ్యాలని రెండు వైపులవారికీ ఉంది. అవతల ఆడమనిషి భయంతో బిగుసుకుపోతూంది. ఇతవాళలావారి బెడ్రూమ్‌లో ఆడదానితో జల్సా చేస్తూ చచ్చాడంటే, ఎదిగిన పిల్లలున్నారని వీళ్ల బాధ. కాని పోలీసుచేతిలో పడ్డ కేసు త్వరగా తెమలదుగా!

స్వంత ఊరునుంచి వెళ్లిన హేమాహేమీలు ఈ వార్త పోలీసుల్ని దాటి పైకి పొక్కకుండా చూశారు. ఆయనకి గుండెజబ్బు, సహజమైన చావే అని చెప్ప చూశారు. అయినా శవపరీక్ష జరిపిస్తేగాని వల్లకాదన్నారు పోలీసులు. ఆ ఆడమనిషిని జామీనుమీద వెళ్లనిచ్చారు. శవాన్ని గవర్నమెంటుమార్చురీకి పంపారు.

ఆ రోజు పండగ అని చెప్పాను కదూ. అది సంక్రాంతనుకుంటా. శవపరీక్ష అయితేగాని పోలీసులు మృతదేహాన్ని యివ్వరు. మృతదేహాన్ని తీసుకుంటే గాని స్వంతఊరు తీసుకెళ్లి గప్‌చిప్‌గా దహనకాండ జరపడానికి వీలవదు.

పరపతి, డబ్బు, అధికారంగల ఈ హేమాహేమీలు గవర్నమెంటు హాస్పిటల్లోని తోటీవాడినుంచి ఆర్. యమ్. ఓ. దాకా అందరి కాళ్లావేళ్లాబడితే, 'పండగరోజునా ఈ పాడుపనేనా' అని విసుక్కుంటూ ఓ డాక్టరు శవపరీక్షకు ఒప్పుకున్నాడు.

ఈ టైములోనే నేను బజార్లో మా అన్న స్నేహితుడికి కనబడటం, ఆయన స్పిరిట్‌సీసాలు, రెండు కిలోల ముద్దకర్పూరంతోపాటు నన్ను కార్లో ఎక్కించుకురావడం జరిగింది.

"ఇంతకీ ఈ సరంజామా దేనికి" అని అడిగాను కర్పూరంముద్దా, స్పిరిట్‌సీసాలూ చూపుతూ. "శవాన్ని కోశాక ఈ కర్పూరం పొట్టలో వేసి కుడతారట" అన్నాడు మా అన్న స్నేహితుడు.

"అల్లానా" అన్నాను.

'స్టూడెంట్ డేస్‌లో' మేమూ పోస్టుమార్టెమ్స్ చేశాము. కర్పూరం పొడిచేసి చల్లటం ఎరుగుదుము గాని, ముద్దలు పొట్టలోపెట్టి కుట్టటం వినలేదు. స్పిరిట్ వాడతారనుకోండి. కాంఫర్ విక్‌నెస్‌కీ ఈ కర్పూరంముద్దకీ ఏదో సంబంధం వుందని పించింది. పైకేమీ అనలేదు.

డాక్టరుగారు నన్ను చూసి కాస్త తడబడ్డారు. అయినా జోవియల్‌గానే విష్ చేశాడు. మా వాళ్లంతా బయట ఉన్నారు. నేనూ డాక్టరుగారుమార్చురీవరండాలో కాస్త దూరంగా బెంచీమీద కబుర్లాడుకుంటూ కూచున్నాము.

బాగా మస్తుగా తాగిన తోటీవాడు లోపల టేబుల్ మీదున్న శవం పొట్ట కోసి, లివర్‌వగైరా తీసి స్పిరిట్‌లో వుంచాడు లాబ్ టెస్టులకోసం. ఓ గుప్పెడు కర్పూరం పొడి చల్లి, స్పిరిట్ పైన చిలకించి కుట్టేశాడు. పోస్టుమార్టెమ్ అయిపోయింది. శవాన్ని బంధువుల కిచ్చేశారు.

పండగరోజున ఈ కుట్టిన శవాన్ని సాయంత్రం నాలుగింటికి టాక్సీలో వేసుకు స్వంతఊరుకు తీసుకెళ్లి, రాత్రిలోగా దహనక్రియలు జరిపించారు. పొట్టలో ఏం లేదు. గుండెజబ్బుతో మరణించాడని డాక్టరు సర్టిఫికేట్ వ్రాశాక, పోలీసులు కేసు కొట్టేశారు. ఆడమనిషీ, విస్కీసీసా, బెడ్రూమ్‌మూ కథలోంచి కొట్టేసి, ఆఫీసుపనిమీద పొరుగూరు వెళ్లిన మనిషి ప్రయాణంలో గుండె ఆగి చచ్చిపోయాడని నలుగురికీ ప్రచారంచేసి, కుటుంబగౌరవం నిలబెట్టుకున్నారు.

• • •

"ఆ కర్పూరం రెండు కిలోలు ఏం చేశారుట?" అని అడిగింది సుమతి.

"అదే! ఈ కథకి ఆయువుపట్టు. ఆయన ప్రతి పోస్టుమార్టెమ్‌కీ ఇలా స్పిరిట్‌సీసాలూ, పది రెట్లు కర్పూరం అడిగి, అది తిరిగి అమ్ముతూంటాడట. అందుకే ఆయన కాంఫర్‌డాక్టర్ అయాడు. నిజానికి స్టూడెంట్ డేస్‌లో తప్ప, మాలో చాలామంది శవాన్ని కొయ్యడం కాదుగదా, చేత్తోకూడా తాకము. అదంతా తోటీవాళ్లు చేస్తారు. ఎటొచ్చీ, ఆదుర్దాకొద్దీ బంధువులు డాక్టర్లు ఆ సమయంలో ఏది అడిగితే అది తెచ్చిస్తారు. గవర్నమెంటు డాక్టరు కాబట్టి డబ్బు అదీ అడగడు."

అక్కడికీ నా కుతూహలం చంపుకోలేక డాక్టరుగారిని సూటిగా అడిగితే బాగోదని, మా వాళ్ల కారులో ఎక్కుతూంటే, "కర్పూరం అంతా ఖర్చయిందా? లేక వాపసిచ్చేశారా?" అని అడిగాను పక్కకి పిల్చి. "అంతా లోపపెట్టి కుట్టారుట" అన్నాడు మా అన్న ఫ్రెండు.

• • •

"ఇప్పుడు చెప్పండి! ఈ డాక్టరు ప్రవర్తనకీ, విద్యకీ, ధనానికీ, లేమికీ ఏమన్నా సంబంధం వుందా? ఆ కర్పూరంతో అతని దరిద్రం తీరుతుందా? కాని ఆయన అల్లానే చేస్తాడు. అదో రకం సంపాదన. అంతే. అక్కడ చదువు, సంస్కారం, హృదయం— ఈ మాటలకు అర్థం వెతకకూడదు" అంది మా లలిత.

పక్కనుంచి పూలపిల్లవాడు జోరీగలాగా అరుస్తుంటే వాడిని ఆపి, లలిత కదంబం బేరం చేస్తూంది. "మూర ఎంతరా?" అంది. వాడు మూర పాతిక పైన లంటున్నాడు. లలిత యిరవై కిమ్మని బేరమాడుతూంది. నాకు కదంబంమీద మోజు పోయింది. ఆ సువాసనలో ఏదో వెలితి కనిపించింది. 'ఏవో భయంకరమైన నిజాల వాకిలి కది తోరణమా?' అనిపించింది.

"వద్దే. కొనకు, లలితా. ఆ పూలు పెట్టుకోవా లని పించడం లేదు" అన్నాను.

"సి మొహం. నీతో వచ్చిన చిక్కే యిది. పోనీలే. జాజిమల్లె తీసుకుంటా. ఒరేయ్! నాలుగు మూరల జాజులియ్యిరా" అంది మా లలిత మేము యిసకలోంచి లేస్తూండగా. ★